TG SSC Public Examination
Telugu Model Paper 2026

Time: 3 Hrs. **Max.Marks: 80**

సూచనలు: 1) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివి, అర్థం చేసుకుని మిగతా మూడు గంటల సమయంలో జవాబులు రాయండి.

2) పార్ట్ – A లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను సమాధాన పత్రంలోనే రాయాలి.

3) పార్ట్ – B లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులను ప్రశ్నపత్రంలోనే రాసి పార్ట్ – A సమాధాన పత్రానికి జతచేయండి.

Time: 2 Hrs. 45 Min. **పార్ట్ – A** **Max.Marks: 60**

I. అవగాహన – ప్రతిస్పందన (20 మార్కులు)

కింది పేరాను చదివి ప్రశ్నలను తయారు చేయండి. $5 \times 1 = 5$

మరునాడు విశ్వామిత్ర మహర్షి కొత్త దంపతులను ఆశీర్వదించి, దశరథ జనకమహారాజులను వీడ్కొని హిమాలయపర్వతానికి వెళ్లాడు. తర్వాత బంధుమిత్ర సమేతంగా దశరథుడు అయోధ్యకు బయలు దేరాడు.

దారిలో వీళ్లకు పరశురాముడు ఎదురుగా వచ్చాడు. అతడు ప్రళయకాల రుద్రుడిలా ఉన్నాడు. గండ్రగొడ్డలిని, ధనుర్బాణాలను ధరించాడు. ప్రజ్వరిల్లే అగ్నిలా భయంకరంగా ఉన్నాడు. క్షత్రియులంటే ఇతడికి సరిపడదు. పూర్వం క్షత్రియుడైన కార్తవీర్యార్జునుడు ఇతడి తండ్రైన జమదగ్నిని చంపాడు. అప్పటి నుంచి క్షత్రియ నిర్మూలనానికి కంకణం కట్టుకున్నాడు. ఇరవై ఒక్కసార్లు భూప్రదక్షిణం చేసి ఎంతోమంది క్షత్రియులను తన గండ్రగొడ్డలికి బలిచేశాడు.

పరశురాముడు శ్రీరాముడితో తనదగ్గరున్న వైష్ణవ ధనుస్సును ఎక్కుపెట్టమని సవాలు విసిరాడు. సరేనని రాఘవుడు అవలీలగా ఎక్కుపెట్టాడు. ఓటమిని అంగీకరించిన పరశురాముడు తక్షణమే మహేంద్రపర్వతానికి వెళ్లిపోయాడు.

దశరథుడు సపరివారంగా అయోధ్యకు చేరుకున్నాడు భరత, శత్రుఘ్నుడితో మేనమామ వెంట తాతగారింటికి వెళ్లాడు. రామలక్ష్మణులు తల్లిదండ్రులు, గురువుల సేవలో తరిస్తూ అయోధ్యలోనే ఉండిపోయారు.

ప్రశ్నలు

1. .....
2. .....
3. .....
4. .....
5. .....

ఆ) ఈ కింది పద్యాల్లో ఏదైనా ఒక పద్యాన్ని పూరించి భావం రాయండి. $1 \times 5 = 5$

6. కారే రాజులు ..... భార్గవా.

(లేదా)

తెలగాణమ్మున ..... దివిన్.

ఇ) కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలను రాయండి. $5 \times 2 = 10$

శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో గోండులు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కోయ-కొండరెడ్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్‌లో చెంచులు, మైదాన ప్రాంతాల్లో బంజారాలు, యానాదులు, ఎరుకలవాండ్ల సంఖ్య ఎక్కువని తెలుస్తుంది. ఇప్పటికీ గిరిజనులు అధిక భాగం (మొత్తం గిరిజన జనాభాలో దాదాపుగా 68 శాతం) కొండ ప్రాంతాలు, అడవి ప్రాంతాల్లో నివసిస్తుండగా, తక్కువ శాతంలో (మొత్తం గిరిజన జనాభాలో దాదాపుగా 32 శాతం) గిరిజనేతరులతో కలిసి మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

కథా సాహిత్యంలో గిరిజన సాహిత్యం తక్కువనే చెప్పాలి. ఇటీవల జీవన్ సంపాదకత్వంలో వచ్చిన 'ఇప్పపూలు' (పరివర్తిత ముద్రణ), డాక్టర్ సూర్యాధనంజయ్, రమేష్ కార్తీక్ నాయక్ సంపాదకత్వంలో వచ్చిన 'కేసులా కథా' సంకలనాలు గిరిజన-సంచార తెగల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, సామాజిక సంబంధాలు, సంస్కృతీ సంప్రదాయాలను మన ముందుకు తెస్తాయి.

కోయ తెగకు చెందిన పద్దం అనసూయ కథ 'మూగ బోయిన శబ్దం', పి.విద్యాసాగర్ గొత్తికోయల కథ 'దాడి', సవర తెగకు చెందిన మల్లిపురం జగదీశ్ కథ 'దారి', అలాగే చెంచుల జీవితాలను, ఇతర ఆదివాసీ తెగల జీవనశైలులను కథాసాహిత్యంలో ప్రతిబింబించినా వారి భాషను కథల్లో వాడలేదు. కొన్ని కథలకు బహుశా ఆ తెగల జీవన పరిస్థితులు, సంస్కృతీ, అలవాట్లపై అవగాహన ఉండి కథకులు గిరిజనేతరులు కావడం, భాష తెలియకపోవడం ఒక కారణం కావచ్చు. మరో కారణం, గిరిజన భాషలు పాఠకులకు అర్థం గాక కథలో పఠనవేగం, అభిముఖ్యత తగ్గి ధ్యాస మళ్లిపోవచ్చన్న సందేహం ఉండొచ్చు.

మిగతా ఆదివాసీ గిరిజన వర్గాల కంటే గోర్ బంజారాలు గ్రామీణ, పట్టణ ప్రజలకు దగ్గరై ఎలాంటి సమస్యలు లేకుండా వారి సంస్కృతితో తమ సంస్కృతిని సమన్వయం చేసుకోగలుగుతున్నారు. చదువుల్లో, ఉద్యోగాల్లో ముందుండి సంప్రదాయ పరమైన వస్త్రధారణ, ఆభరణాల విషయంలో ఆధునికతను ఆహ్వానించ గలిగారు. కథా రచనలు చేస్తూ వారి భాషను కథల్లో ప్రయోగిస్తూ వాటికి తెలుగు భాషలో అనువాదాలు ఇస్తూ పాఠకులకు అర్థమయ్యేరీతిలో కథను నడిపించగలిగే సహజత్వాన్ని అందిస్తున్నారు.

7. కోయలు ఏ జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు?

8. మైదాన ప్రాంతాల్లో ఎవరు ఎక్కువగా నివసిస్తున్నారు?

9. 'ఇప్పపూలు' ఎవరి సంపాదకత్వంలో వచ్చింది?

10. రమేష్ కార్తీక్ నాయక్ సంపాదకత్వంలో వచ్చిన కథా సంకలనం ఏది?

11. గిరిజన కథల్లో సహజత్వాన్ని ఎలా ప్రతిబింబిస్తున్నారు?

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (40 మార్కులు)

అ) కింది ప్రశ్నలకు ఐదు, ఆరు వాక్యాల్లో జవాబులు రాయండి. $4 \times 3 = 12$

12. పలికి లేదనుట పాపం ఎందుకో రాయండి.

13. దాశరథి కృష్ణమాచార్యుల గురించి రాయండి.

14. నగరంలోని ప్రతి మనిషి పఠనీయ గ్రంథం - దీనిపై మీ అభిప్రాయాన్ని తెలపండి.

15. కందెరుగని మనుషులు ఎలా ఉంటారో తెలపండి.

ఆ) ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు పది, పన్నెండు వాక్యాల్లో జవాబులు రాయండి. 3 × 7 = 21

16. నగర జీవనాన్ని అలిశెట్టి ప్రభాకర్ తన కవిత ద్వారా ఎలా వివరించారో రాయండి.

(లేదా)

బలి చక్రవర్తి వ్యక్తిత్వాన్ని దానశీలం పాఠం ఆధారంగా వివరించండి.

17. ఆడవాళ్ల నోటనే అసలైన భాష ఎందుకో వివరించండి.

(లేదా)

ఆది హిందువులు చరిత్రను లిఖితబద్ధం చేయాలనుకుంటే సంస్కర్తగా భాగ్యరెడ్డివర్మ పేరు మొదటి స్థానంలో ఉంటుంది. వివరించండి.

18. వాల్మీకి మహర్షి రామాయణం రాయడానికి గల కారణాలు తెలపండి.

(లేదా)

కైకేయి మూలంగా శ్రీరాముడు అడవికి వెళ్లవలసి వచ్చింది. ఎందుకో వివరించండి.

ఇ) సృజనాత్మకత **1 × 7 = 7**

19. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని అందరూ ప్రతిరోజు బడికి రావాలని తెలుపుతూ కరపత్రం తయారు చేయండి.

(లేదా)

మీ పాఠశాలలో జరిగిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమం వివరాలను తెలుపుతూ వ్యాసం రాయండి.